డీఎస్సీ అభ్యర్థుల సర్టిఫికెట్ వెరిఫికేషన్

- 90 మంది అభ్యర్థులు హాజరు

భువనగిరి అర్బన్, అక్టోబర్ 2 : డీఎస్సీ-2024లో ర్యాంకు సాధించిన అభ్యర్థుల సర్టిఫికెట్ల వెరిఫికేషన్ బుధవారం ప్రారంభమైంది. 1:3 పద్ధతిలో జాబితాను ప్రకటించ గా, పట్టణ పరిధిలోని వెన్నెల కళాశాలలో ఏర్పాటుచేసిన పరిశీలనకు 90 మంది అభ్యర్థులు హాజరయ్యారు. వాస్తవానికి మంగళవారమే వెరిఫికేషన్ ప్రారంభం కావాల్సి ఉండ గా, జాబితా విడుదలలో విద్యా శాఖ చేసిన జాప్యం కారణంగా రెండో నుంచి ప్రా రంభమైంది. ఈ నెల వరకు సర్టిఫికెట్ల పరిశీలన ఉంటుందని డీఈఓ సత్యనారాయణ తెలిపారు.

బీఆర్ఎస్ దిమ్మెను తొలగించిన వారిపై చర్యలు తీసుకోవాలి : నవీన్‌కుమార్

దిమ్మెకూల్చిన ప్రదేశాన్ని పరిశీలిస్తున్న బీఆర్ఎస్ పార్టీ నాయకులు

గరిడేపల్లి, అక్టోబర్ 2 : ఎలాంటి సమాచారం లేకుండా బీఆర్ఎస్ పార్టీ దిమ్మెను తొలగించిన వారిపై చర్యలు తీసుకోవాలని ఆ పార్టీ నియోజకవర్గ నాయకుడు రాపోలు నవీన్‌కుమార్, మాజీ మార్కెట్ డైరెక్టర్, సింగిల్‌విండో డైరెక్టర్ గుగులోతు నీలా హేమ్లానాయక్ అన్నారు. మండలంలోని గారకుంట తండాలో దిమ్మెను కూల్చిన ప్రదేశాన్ని వారు పరిశీలించి మాట్లాడారు. గరిడేపల్లి నుంచి అలింగాపురం వరకు డబుల్ రోడ్డు పనులు చేస్తున్న కాంట్రాక్టర్ బీఆర్ఎస్ నాయకులకు సమాచారం ఇవ్వకుండా దిమ్మెను కూల్చివేయడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో మాజీ విద్యా కమిటీ చైర్మన్ బచ్చలకూరి కోటయ్య, ఎస్టీ సెల్ మండలాధ్యక్షుడు సందీప్‌నాయక్, గ్రామ అధ్యక్షులు నరేందర్‌నాయక్, నాగేశ్వర్‌రావు తదితరులున్నారు.

కేటీఆర్‌పై దాడి హేయమైన చర్య : బీఆర్ఎస్

గరిడేపల్లి, అక్టోబర్ 2 : బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మీద నిన్న జరిగిన దాడికి నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ నాయకులు రాపోలు నవీన్‌కుమార్ ఖండించారు. మండల కేంద్రంలో బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ తాటాకు చప్పుళ్లకు వణికేటోళ్లు ఎవరూ లేరని, సీఎం రేవంత్ ఇలాంటి చర్యలు మానుకోవాలని మండి పడ్డారు. హైడ్రా పేరుతో ఇండ్ల మీదికి బుల్డోజర్లు ఎక్కించి బడుగు, బలహీనుల వర్గాల గొంతులు తొక్కి పెడుతుడడం హేయమైన చర్య అని ఆరోపించారు.

ట్రాక్టర్ చోరీ కేసులో ఇద్దరు అరెస్టు

సమావేశంలో వివరాలు వెల్లడిస్తున్న ఎస్ఐ సైదులు

సూర్యాపేట (ఆత్మకూర్.ఎస్), అక్టోబర్ 3: వ్యవసాయ బావి వద్ద ఉంచిన ట్రాక్టర్ చోరీ చేసిన వ్యక్తులను ఆత్మకూర్.ఎస్ పోలీసులు బుధవారం అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఎస్ఐ సైదులు గౌడ్ తెలిపారు. బుధవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ నకిరేకల్‌కు చెందిన సంపంగి దుర్గా ప్రసాద్ గతంలో ఆత్మకూర్.ఎస్, గుడితండాల్లో రాయి కొట్టి అమ్ముకునేవాడు. గుడి తండాకు చెందిన ధరావత్ రవి ఆత్మకూర్.ఎస్ శివారులో కౌలుకు తీసుకున్న చేను వద్ద స్వరాజ్ ట్రాక్టర్‌ను గత నెల 21న ఉంచి వెళ్లగా చోరీకి గురైంది. దుర్గాప్రసాద్ తన బంధువు పసుపుల రవి నకిరేకల్ నుంచి బైక్‌పై వచ్చి ట్రాక్టర్‌ను చోరీ చేసి దాచారు. మహబూబాబాద్‌లో ట్రాక్టర్‌ను అమ్మడానికి ప్రయత్నించి విఫలం కావడంతో ఇరువురు నిందితులు బైక్‌పై సూర్యాపేటకు వస్తుండగా పాతర్లపహాడ్ గ్రామ స్టేజీ వద్ద పోలీసులు వాహనాల తనిఖీల్లో పట్టుబడ్డారు. నిందితుల నుంచి ట్రాక్టర్, బైక్, రెండు సెల్‌ఫోన్‌లను స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు.

పేదల పక్షాన సీపీఎం నిరంతర పోరాటం

మేళ్లచెర్వు, అక్టోబర్ 2 : పేదల పక్షాన సీపీఎం నిరంతరం పోరాటం చేస్తుందని పార్టీ జిల్లా కమిటీ సభ్యుడు పల్లె వెంకట్‌రెడ్డి అన్నారు. మండల పరిధిలోని రేవూరు గ్రామంలో గోవింద రాజు అధ్యక్షతన బుధవారం జరిగిన పార్టీ గ్రామశాఖ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. అనంతరం పార్టీ గ్రామశాఖ కార్యదర్శిగా జీవనబోయిన అచ్యుతరావును ఎన్నుకున్నారు. కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి వట్టెపు సైదులు, మురళి, వెంకటనారాయణ, వెంకన్న, కోటేశ్వర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

గ్రామపంచాయతీ సిబ్బందికి సన్మానం

చిలుకూరు, అక్టోబర్ 2 : మండల గ్రామపంచాయతీ కార్యాలయంలో బుధవారం సిబ్బందిని సన్మానించారు. నూతన వస్త్రాలు అందించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ గిరిబాబు, గ్రామ కార్యదర్శి షరీపుద్దీన్, బిల్ కలెక్టర్ ధర్మయ్యగౌడ్, సిబ్బంది, వివిధ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

సహజ సిద్ధంగా చీడ నివారణ : గోపయ్య

నడిగూడెం, అక్టోబర్ 2 : సహజ పద్ధతులతో చీడ పీడలను నివారించవచ్చని సిరి ఫౌండేషన్ చైర్మన్ మొలుగురి గోపయ్య అన్నారు. మండల పరిధిలోని చాకిరాలలో బుధవారం పలువురి రైతుల వరి పొలాలను పరిశీలించి అనంతరం రైతులతో మాట్లాడారు. ప్రస్తుతం వరి కాండం తొలుచు పురుగు, ఆకు చుట్టు పురుగు, తాటాకు తెగులు, సుడి దోమ, అగ్గి తెగులు, పాము, పొడ తెగులు ఆశించి నష్టపరుస్తున్నాయన్నారు. వీటి నివారణకు వేప ఆకు ద్రావణం, వేప గింజల ద్రావణం, నీమస్త్రం, బ్రహ్మాస్త్రం, తూటికాడ కషాయం, ఆవు మూత్రం పేడ, ఇంగువ ద్రావణం, పుల్లటి మజ్జిగ ద్రావణం పిచికారి చేసి సమర్థవంతంగా నివారించ వచ్చని సూచించారు. రైతులు, రమణయ్య, అరుణ, బుచ్చయ్య, స్వామిబాబు పాల్గొన్నారు.

చార్లెట్స్ ఫౌండేషన్ సేవలు అభినందనీయం : ఎస్ఐ ప్రవీణ్‌కుమార్

మునగాల, అక్టోబర్ 2 : చార్లెట్స్ ఫౌండేషన్ సేవలు అభినందనీయమని ఎస్ఐ బి.ప్రవీణ్ కుమార్ అన్నారు. విజయవాడ వరద బాధితులు సుమారు 120 కుటుంబాలకు బుధవారం వంటపాత్రలు, దుప్పట్లు, సరుకులతో వెళ్తున్న వాహనానికి ఆయన జెండా ఊపి ప్రారంభించి మాట్లాడారు. కార్యక్రమంలో ఫౌండేషన్ నిర్వాహకులు జాటోత్ రాజు, ట్రినిట్ స్కూల్ ప్రిన్సిపాల్ ముల్లంగి, జాకబ్ రాజు, వినోద్‌నాయక్, సురేశ్, చందు, నరసింహ పాల్గొన్నారు.

దేవీ శరన్నవరాత్రోత్సవాలు ప్రారంభం

హుజూర్‌నగర్, అక్టోబర్2 : పట్టణంలోని కనకదుర్గ ఆలయంలో బుధవారం దేవీ శరన్నవరాత్రోత్సవాలు బుధవారం వైభవంగా ప్రారంభమయ్యాయి. మొదటి రోజు అమ్మవారిని ఆలయ ప్రధానార్చకుడు నరగిరినాధుడి రంగభట్టా చార్యులు బాలా ప్రసూనాంబికాదేవిగా అలంకరించారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
NAMASTHE TELANGANA CLASSIFIEDS

SSC MEMO పోయినది
★ పాక అనూష D/o. పాక చిన్నయ్య, R/o. పెండ్లిపాకల గ్రా॥, కొండమల్లెల మం॥,నల్లగొండ జిల్లా, నివాసి యొక్క ఒరిజినల్ SSC Memo (Registered No. 1829111694) పోయినది. దొరికిన వారు సంప్ర॥ 7013575403

INTERMEDIATE TC పోయినది
★పాక అనూష D/o. పాక చిన్నయ్య, R/o. పెండ్లిపాకల గ్రా॥, కొండమల్లెల మం॥,నల్లగొండ జిల్లా, నివాసి యొక్క ఒరిజినల్ Intermediate Original TC పోయినది. దొరికిన వారు సంప్ర॥ 7013575403

B.Ed certificate Original పోయినది
నేను SK. Khajabee D/o. SK. Rumuddin, నేను నేరుడుచర్ల నుండి మిర్యాలగూడ పోతుండగా నా B.Ed Certificate Original Memo పోయినది. ఎవరికైనా దొరికచో ఈ క్రింది నెంబరుకు తెలుపగలరు
Cell : 9182391365

CHANGE OF NAME
★I, SATHYANARAYANA TATIKONDA (Old Name), S/o. Late Thatikonda Narsaiah, R/o. H.No. 10-14, Shivaji Nagar, Nakrekal Mandal, Nalgonda District, Telangana-508 211, here by declare that I have Changed My Name as SATYA RAJ THATIKONDA (New Name) for all future purposes.
NT-338862

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

ప్రతి 4 లైన్ల క్లాసిఫైడ్‌కు 200/- ప్రతి అదనపు లైన్‌కు 50/-
Note: 3+1 Scheme Available
Minimum 4 Lines,
Extra Line - Extra Amount
నమస్తే తెలంగాణ
నల్లగొండ : 9182777626 | నల్లగొండ : 9182777635 | దేవరకొండ : 9182777635
హాలియా : 9182777059
మిర్యాలగూడ : 9182777059

ఊరూరా పూల జాతర

సంబురంగా ఎంగిలి పూల బతుకమ్మ

యాదగిరిగుట్ట/చౌటుప్పల్/ఆత్మకూరు(ఎం)/వలిగొండ/రామన్నపేట/ఆలేరు టౌన్/ఆలేరు రూరల్ : అక్టోంబర్ 2 : ఒక్కేసి పువ్వేసి చందమామ.. ఒక్క జాములాయె చందమామ.. అని పాడుతూ ఆడబిడ్డలు బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు. జిల్లా వ్యాప్తంగా బుధవారం ఎంగిలి పూల బతుకమ్మను సంబురంగా జరుపుకొన్నారు. మహిళలు తీరొక్క పూలతో బతుకమ్మలను పేర్చారు. సాయంత్రం అంతా ఒక్క చోట చేరి బతుకమ్మ పాటలతో హోరెత్తించారు. యువతులు, చిన్నారులు ఆడిపాడుతూ సందడి చేశారు. అనంతరం బతుకమ్మలను చెరువులు, కుంటల్లో నిమజ్జనం చేశారు. యాదగిరిగుట్ట దేవస్థానం ఆధ్వర్యంలో బతుకమ్మ సంబురాలు వైభవంగా ప్రారంభమయ్యాయి. కొండపైన తూర్పు మాఢవీధుల్లో మహిళలు బతుకమ్మ ఆడారు. బతుకమ్మ పాటలు, ఆడబిడ్డల సందడితో ఊరూరా పండుగ శోభ ఉట్టిపడింది.

ఆలేరులోని దుర్గమ్మ దేవాలయంలో బతుకమ్మ ఆడుతున్న మహిళలు

ఆత్మకూరు(ఎం)లో బతుకమ్మలతో వెళ్తున్న మహిళలు

ఆత్మకూరు(ఎం) : బతుకమ్మతో మాజీ ఎంపీటీసీ కవిత

చౌటుప్పల్ పట్టణకేంద్రంలో బతుకమ్మ సంబురాలు

వలిగొండలో బతుకమ్మ ఆడుతున్న మహిళలు

వలిగొండ : కంచనపల్లిలో ఒకే రకమైన చీరలు ధరించి బతుకమ్మ ఆడుతున్న మహిళలు

ఆలేరు రూరల్ : కొలనుపాకలో బతుకమ్మ తీసుకెళ్తున్న యువతి

భువనగిరిలో బతుకమ్మ వేడుకలు

భువనగిరి కన్యకా పరమేశ్వరి ఆలయంలో బతుకమ్మ సంబురాలు

బతుకమ్మతో భూదాన్‌పోచంపల్లి మండల ఎంపీటీసీల ఫోరం మాజీ అధ్యక్షురాలు బత్తుల మాధవి

రామన్నపేట: సిరిపురంలో బతుకమ్మ ఆడుతున్న మహిళలు

భూదాన్‌పోచంపల్లిలో బతుకమ్మ ఆడుతున్న మహిళలు

భార్య పుట్టింటికి వెళ్లిందని.. వ్యక్తి ఆత్మహత్య

నిడమనూరు, అక్టోబర్ : తనతో గొడవ పెట్టుకొని భార్య పుట్టింటికి వెళ్లిపోయిందని మనస్తాపానికి గురైన వ్యక్తి గడ్డిమందు తాగి ఆత్మహత్య చేసుకున్న ఘటన మండలంలోని వేంపాడు గ్రామంలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలోని పల్నాడు జిల్లా సత్తెనపల్లి మండలం నందిగామకు చెందిన కట్టబోయిన శివ (30) కుటుంబ ఆర్థిక పరిస్థితులతో అప్పుల ఊబిలో కూరుకుపోయి మద్యానికి బానిసయ్యాడు. రెండు నెలల క్రితం వేంపాడు గ్రామంలోని పామాయిల్ తోటలో కూలీ పనుల కోసం భార్య ధనమ్మతో కలిసి వచ్చాడు. నిత్యం మద్య మత్తులో మునిగి తేలుతుండటంతో తరచుగా భార్యాభర్తలు గొడవపడేవారు. అతడి ప్రవర్తనతో విసిగి పోయిన ధనమ్మ నాలుగు రోజుల క్రితం కూతురును తీసుకొని నాలుగు రోజుల క్రితం పుట్టింటికి వెళ్లిపోయింది. దాంతో తీవ్ర మనస్తాపానికి గురైన శివ సోమవారం రాత్రి గడ్డిమందు తాగాడు. గమనించిన తోటి కూలీలు అతడిని నల్లగొండలోని ప్రైవేటు దవాఖానకు తరలించారు. చికిత్స పొందుతూ మంగళవారం సాయంత్రం మృతి చెందాడు. మృతుడి తల్లి కోటేశ్వరమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు నిడమనూరు ఎస్ఐ జె.గోపాల్‌రావు తెలిపారు.

ఉమ్మడి జిల్లా ఓపెన్ స్కూల్ కోఆర్డినేటర్‌గా సత్తమ్మ

రామగిరి, అక్టోబర్ 2: ఉమ్మడి నల్లగొండ జిల్లా ఓపెన్ స్కూల్ కోఆర్డినేటర్‌గా కె.సత్తమ్మను నియమించారు. ప్రస్తుతం ఆమె యాదాద్రిభువనగిరి జిల్లాలోని అడ్డగూడూర్ జడ్పీహైస్కూల్‌లో గెజిటెడ్ ప్రధానోపాధ్యాయురాలిగా పనిచేస్తున్నారు. వాస్తవానికి సెప్టెంబర్ 30న ఆమెను నియమించినప్పటికీ జిల్లా విద్యాశాఖ అధికారులు విషయం బయటికి రాకుండా ఉంచడంపై విమర్శలు వస్తున్నాయి. ఇప్పటి వరకు కోఆర్డినేటర్‌గా పనిచేసిన జగదీశ్‌కుమార్ పదవీకాలం ముగియడంతో డైరెక్టరేట్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ హైదరాబాద్ వారు సత్తమ్మను కోఆర్డినేటర్‌గా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. దాంతో ఆమె మంగళవారం బాధ్యతలు చేపట్టారు.

కేటీఆర్‌తో బీఆర్ఎస్ నాయకులు, మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డి

కేటీఆర్‌ను కలిసిన నాయకులు

చండూరు, అక్టోబర్ 2 : బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌ను బుధవారం చండూరు మున్సిపల్ చైర్‌పర్సన్ తోకల చంద్రకళా వెంకన్న, మాజీ జడ్పీటీసీ అన్నెపర్తి శేఖర్, కౌన్సిలర్ గుంటి వెంకటేశం మర్యాద పూర్వకంగా కలిశారు. హైదరాబాద్‌లో మాజీ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డితో కలిసి కేటీఆర్‌ను కలిసి పుష్పగుచ్ఛం అందదించి బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు తెలిపారు.

లావూడితండా వాసికి డాక్టరేట్


డాక్టరేట్ అందుకుంటున్న లావూడి సురేశ్

మిర్యాలగూడ, అక్టోబర్ 2: మండలంలోని లావూడితండాకు చెందిన లావూడి సురేశ్ హైదరాబాద్ యూనివర్సిటీ నుంచి డాక్టరేట్ పట్టా అందుకున్నాడు. స్కూల్ ఆఫ్ మెడికల్ సైన్సెస్‌లోని హెల్త్ సైన్సెస్ విభాగంలో ప్రొఫెసర్ బీఆర్.శ్యామన్న ఆధ్వర్యంలో సురేశ్ చేసిన పరిశోధనలను గుర్తించిన యూనివర్సిటీ ఇటీవల నిర్వహించిన 24న కాన్వకేషన్‌లో రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ చేతులమీదుగా డాక్టరేట్ పట్టాను అందించింది. ఈ సందర్భంగా సురేశ్ మాట్లాడుతూ సామాన్యుల జీవితాల్లో వెలుగులు నింపేది విద్య మాత్రమే అన్నారు. సురేశ్ డాక్టరేట్ పొందడంపై తల్లిదండ్రులు తారాబాయి, సోమానాయక్, గ్రామస్తులు, బంజారా ఉద్యోగ సంఘం నాయకులు హర్షం వ్యక్తం చేశారు.

నేటి నుంచి దుర్గామాత శరన్నవరాత్రోత్సవాలు

భువనగిరి అర్బన్, అక్టోబర్ 2 : దుర్గామాత శరన్నవరాత్రోత్సవాలు నేటి నుంచి అక్టోబర్ 12వరకు జరుగనున్నాయి. జిల్లా వ్యాప్తంగా అమ్మవారి విగ్రహాలను ప్రతిష్ఠించి పూజలు నిర్వహించనున్నారు. ఇప్పటికే మండపాలను ఏర్పాటు చేశారు. భువనగిరి పట్టణ పరిధిలోని స్వర్ణగిరి ఆలయం ఆవరణలో, భువనగిరి పట్టణంలోని మీనానగర్, హైదరాబాద్ చౌరస్తా, సాయిబాబా దేవాలయం ఆవరణలతో ఆయా ఉత్సవ కమిటీల ఆధ్వర్యంలో దుర్గామాత విగ్రహాలను ఏర్పాటు చేయనున్నారు. మొదటి రోజు మహాలక్ష్మి అవతారం, రెండో రోజు వరలక్ష్మి, మూడో రోజు ధనలక్ష్మి, నాల్గో రోజు సంతానలక్ష్మి, ఐదో రోజు జయలక్ష్మి, ఆరో రోజు విద్యాలక్ష్మి, ఏడో రోజున ధాన్యలక్ష్మి, ఎనమిదో రోజు ధైర్యలక్ష్మి, తొమ్మిదో రోజున రాజ్యలక్ష్మి, పదో రోజు పద్మావతి అవతారంలో అమ్మవారం దర్శనం ఇవ్వనున్నారు.

పోచంపల్లిలో పద్మశాలి సభా వేదిక వద్ద..

భూదాన్ పోచంపల్లి :ఈ నెల 3 నుంచి 13వరకు పట్టణ కేంద్రంలోని లక్ష్మణ్ నగర్ కాలనీ పద్మశాలి సభా వేదిక వద్ద దుర్గా దేవి శరన్నవరాత్రోత్సవాలను ఘనంగా నిర్వహించనున్నట్లు దుర్గా కమిటీ అధ్యక్షుడు గుత్తికొండ మురళి, ప్రధాన కార్యదర్శి దోర్నాల భావన ఋషి తెలిపారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. దుర్గా కమిటీ ఉపాధ్యక్షులు కేమ నరసింహ, గుండు ప్రేమ్ కుమార్, ప్రతినిధులు వేముల శ్రీనివాస్, కేమ విష్ణు, పొట్ట బత్తిని సురేశ్, రాజ్ కుమార్, విగ్నేశ్, సుధాకర్ పాల్గొన్నారు.

రఘునాథపురంలో మూడు దశాబ్దాలుగా దుర్గా నవరాత్రి ఉత్సవాలు

రాజాపేట : మండలంలోని రఘునాథపురం రామాలయంలో వివేకానంద యువజన సంఘం ఆధ్వర్యంలో మూడు దశాబ్దాలుగా దుర్గామాత నవరాత్రి ఉత్సవాలు భక్తి శ్రద్ధలతో నిర్వహిస్తున్నారు. 1994లో బింగి సుదర్శన్, బింగి నరహరి, చెన్న నర్సింగరావు, బింగి రమేశ్, బింగి అశోక్ ఆధ్వర్యంలో మొదటి సారి దుర్గామాత నవరాత్రి ఉత్సవాలు ప్రారంభమయ్యాయి. అప్పటి నుంచి ప్రతి సంవత్సరం నవరాత్రి ఉత్సవాలు నిర్వహిస్తూ భక్తిభావం చాటుకుంటున్నారు.

రఘునాథపురంలో నవరాత్రి ఉత్సవాల కోసం ఏర్పాటు చేసిన మండపం

సిమెంట్ పరిశ్రమకు వ్యతిరేకంగా నేడు రౌండ్‌టేబుల్ సమావేశం

కరపత్రం ఆవిష్కరిస్తున్న నాయకులు

రామన్నపేట, అక్టోబర్ 2: అదాని సిమెంట్ పరిశ్రమను వ్యతిరేకిస్తూ గురువారం అఖిల పక్ష రౌండ్ టేబుల్ సమావేశం మండలకేంద్రంలోని వివేకానంద పాఠశాలలో నిర్వహించనున్నట్లు సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు జెల్లెల పెంటయ్య తెలిపారు. వెల్లంకి గ్రామంలో బుధవారం ప్రజలతో కలిసి కరపత్రం విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పన్నెండు వందల కోట్లతో నిర్మించనున్న కాలుష్య సిమెంట్ పరిశ్రమకు వ్యతిరేకంగా రాజకీయాలకు అతీతంగా అందరూ భాగస్వాములు కావాలన్నారు. విద్యావంతులు, సామాజిక వేత్తలు, యువకులు అధిక సంఖ్యలో పాల్గొని తమ అమూల్యమైన సలహాలు, సూచనలు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం, బోయిని ఆనంద్, వనం ఉపేందర్, గొరిగె సోములు, నాగేశ్, సంతోష్, మహేశ్, నాగరాజు, ఉదయ్ పాల్గొన్నారు.

పురోహితులకు కానుకలు, వస్తువుల అందజేత

శివాలయంలో తల్లిదండ్రుల జ్ఞాపకార్థం కానుకలు, వస్తువులు అందజేస్తున్న పలువురు కుటుంబ సభ్యులు

ఆత్మకూరు(ఎం), అక్టోబర్2 : పెద్దల అమావాస్య సందర్భంగా బుధవారం మండల కేంద్రంలోని రామలింగేశ్వర స్వామి ఆలయంలో మండలంలోని వివిధ గ్రామాల ప్రజలు వారి తల్లిదండ్రుల జ్ఞాపకార్థం పురోహితులకు కానుకలు, వస్తువులు అందజేశారు. ఈ సందర్భంగా పురోహితులు వారిని ఆశీర్వదించారు.

కాల్వపల్లి మాజీ సర్పంచ్ కమలమ్మ మృతి

రాజాపేట, అక్టోబర్ 2 : మండలంలోని కాల్వపల్లి మాజీ సర్పంచ్ గుంటి కమలమ్మ మంగళవారం అనారోగ్యంతో మృతి చెందారు. నాయకులు ఇంజ మహేశ్, ఇంజ నరేశ్, గుంటి మధుసూదన్‌రెడ్డి, కళ్లెం పాండు మృత దేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి సంతాపం వ్యక్తం చేశారు.

పందుల బెడదతో వరిపంట నష్టం

పందుల విహారంతో నెలకొరిగిన వరిపంట

యాదగిరిగుట్ట, అక్టోబర్2 : పెంపుడు పందుల స్వైర్య విహారంతో వరిపంటకు తీవ్ర నష్టం వాటిల్లుతున్నది. గింజ దశకు చేరుకున్న వరి పంటలో పందులు ఇష్టానుసారంగా సంచరించడంతో తీవ్ర నష్టం చేకూరుతున్నది. మున్సిపాలిటి పరిధిలోని ఎస్సీ కాలనీలో పందుల బెడదతో వరిపంట పూర్తిగా నష్టం జరుగుతుందని రైతు సుక్కల ఆంజనేయులు ఆవేదన చెందాడు. ఎన్నో ఆర్థిక ఇబ్బందులతో తమకున్న వ్యవసాయ భూమిలో వరిపంటను సాగు చేస్తే, కొందరు వ్యక్తుల పెంపుడు పందులు నేరుగా పంట పొలాల్లోకి ప్రవేశించి, రైతుకు చేతికందే పంటను నష్టం చేకూరుస్తున్నాయని లిపారు. అన్నారు. గతంలో ఎన్నోసార్లు మున్సిపాలిటీ అధికారులను వినతి పత్రం అందజేసినా పట్టించుకోలేదని ఆవేదన చెందాడు. రాత్రింబవళ్లు పంట పొలాల వద్ద ఉంటూ ఇతర పనులు చేసుకోకుండా ఉంటుందన్నారు. దీనిపై మున్సిపల్ చైర్ పర్సన్ వివరణ కోరగా త్వరలోనే సమస్య పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. పందుల పెంపకందారులతో మాట్లాడిన్నట్లు వివరించారు.

అనాథ పిల్లలకు అండగా పూర్వ విద్యార్థులు

అనాథ పిల్లలకు బట్టలను అందజేస్తున్న శ్రీచైతన్య పాఠశాల పూర్వ విద్యార్థులు

రామన్నపేట, అక్టోబర్2 : మండల కేంద్రంలోని శ్రీ చైతన్య హైస్కూల్ పూర్వ విద్యార్థులు బుధవారం చారుమతి చైల్డ్‌కేర్ నలగొండలో ఉన్న ఆనాథ పిల్లలకు దసరా పండుగను పురస్కరించుకొని గాంధీ జయంతి సందర్భంగా కొత్తబట్టలు, మధ్యాహ్న భోజనం అందించారు. ఈ కార్యక్రమంలో ఎర్ర వెంకటేశ్, రాంరెడ్డి, శ్రీను, రాజేశ్, ట్రస్ట్ ఇన్‌చార్జి నాగసేనారెడ్డి పాల్గొన్నారు.

కుక్క దాడిలో బాలుడికి తీవ్ర గాయాలు

రాజాపేట, అక్టోబర్2 : కుక్కల దాడిలో బాలుడికి గాయాలైన సంఘటన మండలంలోని కొన్‌రెడ్డిచెర్వులో బుధవారం జరిగింది. గ్రామానికి చెందిన గాజె రవి కుమారుడు పవన్ నాన్నమ్మ ఇంటి వద్ద నుంచి తన ఇంటికి వస్తున్న క్రమంలో వీధి కుక్క దాడి చేసి తీవ్రంగా గాయపరిచింది. దాంతో తీవ్ర గాయాలైన బాలుడిని చికిత్స నిమిత్తం గజ్వేల్ దవాఖానకు తరలించారు. గ్రామంలో ఇప్పటికే చాలామంది వీధి కుక్కల దాడిలో చేయడంతో గాయాల పాలయ్యారని, అనునిత్యం ప్రజలు బయందోళన గురవుతున్నారని, కుక్కల బెడద నివారణకు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

బెల్టు షాపుల్లో మద్యం పట్టివేత

రాజాపేట, అక్టోబర్ 2 : మండలంలోని సోమారం గ్రామంలో బెల్టు షాపులపై బుధవారం పోలీసులు దాడులు నిర్వహించారు. దాడుల్లో రెండు బెల్టు షాపుల్లో 25 లీటర్ల మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ నాగుల ఉపేందర్‌యాదవ్ తెలిపారు.